సాక్షి
తూర్పుగోదావరి
సోమవారం । 8 । జనవరి । 2024



రూ.లక్ష విరాళం

ఆత్రేయపురం: వాడపల్లి వేంకటేశ్వరస్వామి క్షేత్రంలో అన్నదాన భవన నిర్మాణానికి బలుసు సత్యనారాయణప్రసాద్, కృష్ణవేణి దంపతులు (విశాఖపట్నం) రూ.లక్ష విరాళం అందజేశారు.




సన్నద్ధత ఉంటే విజయం వెంటే..

విద్యార్థుల్లో ఇంగ్లిష్ భాషపై భయం పోగొట్టి, పట్టు సాధించేందుకు సాక్షి మీడియా నిర్వహించిన స్పెల్‌బీ సెమీ ఫైనల్స్ ఉత్సాహంగా జరిగాయి.

II లో

డెల్టాలకు 11 వేల క్యూసెక్కులు



ధవళేశ్వరం: కాటన్ బ్యారేజీ నుంచి డెల్టా కాలువలకు ఆదివారం 11 వేల క్యూసెక్కుల గోదావరి నీటిని విడుదల చేశారు. తూర్పు డెల్టాకు 3,150, మధ్య డెల్టాకు 2,350, పశ్చిమ డెల్టాకు 5,500 క్యూసెక్కుల చొప్పున వదిలారు. బ్యారేజీ వద్ద నీటిమట్టం 9.80 అడుగులుగా నమోదైంది.

న్యూస్‌రీల్

లోవకు భక్తుల తాకిడి



తలుపులమ్మ తల్లిని దర్శించేందుకు క్యూ కట్టిన భక్తులు

తుని రూరల్: లోవ దేవస్థానంలో తలుపులమ్మ అమ్మవారిని ఆదివారం 6 వేల మంది భక్తులు దర్శించుకున్నట్టు ఆలయ ఈఓ పి.విశ్వనాథరాజు తెలిపారు. సెలవు రోజు కావడంతో వివిధ జిల్లాల నుంచి వచ్చిన భక్తులు క్యూలో అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. దేవస్థానంలో వసతి గదులు, ఆలయ ప్రాంగణంలో చెట్ల కింద వంటలు, భోజనాలు చేశారు. లడ్డూ, పులిహోర ప్రసాదాల విక్రయం ద్వారా రూ.50,190, పూజా టికెట్లకు రూ.29,650, కేశఖండన శాలకు రూ.2,080, వాహన పూజలకు రూ.3,400, కాటేజీలు, వసతి గదులు, పొంగలి షెడ్ల అద్దెలు రూ.19,066, విరాళాలు రూ.62,582 కలిపి, మొత్తం రూ.1,66,968 ఆదాయం సమకూరిందని వివరించారు.

ఇంటర్ పరీక్షల ఫీజుకు 10 తుది గడువు

రాయవరం: మార్చిలో జరిగే ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల పరీక్షలకు సంబంధించి ఫీజు చెల్లింపులకు తుది గడువును ఈ నెల 10వ తేదీ వరకూ పెంచారు. ఈ మేరకు ఇంటర్ బోర్డు సెక్రటరీ సౌరభ్‌గౌర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఇంటర్ రెగ్యులర్, ప్రైవేట్‌గా చదివే జనరల్, ఒకేషనల్ విద్యార్థులు పరీక్ష ఫీజును రూ.2,500 అపరాధ రుసుంతో ఈ నెల 10వ తేదీలోగా చెల్లించేందుకు అవకాశముంది. ఇప్పటి వరకూ ఫీజు చెల్లించని విద్యార్థులు తుది గడువులోగా కట్టాలని ఇంటర్ విద్య డీవీఈఓ ఎస్‌వీవీ సత్యనారాయణరెడ్డి సూచించారు.



సభకు తరలివచ్చిన అశేష జనంలో ఓ భాగం



ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తున్న మంత్రి జోగి రమేష్

చైతన్య గోదారి

- సాధికార బస్సు యాత్ర సూపర్ సక్సెస్
- జనసంద్రమైన బూరుగుపూడి సెంటర్
- 'జై జగన్' నినాదాలతో హోరెత్తిన సభా ప్రాంగణం
- ఉత్సాహంగా బైక్, కార్ల ర్యాలీ
- అడుగడుగునా ప్రజల ఘన స్వాగతం
- మళ్లీ జగనే సీఎం కావాలంటూ నినాదాలు

సాక్షి, రాజమహేంద్రవరం/మధురపూడి: బూరుగుపూడి సెంటర్.. రాజానగరం నియోజకవర్గంలో ముఖ్య కూడలి. అక్కడి నుంచి సుమారు పది కిలోమీటర్లు ప్రయాణిస్తే నిండు గోదారి ప్రవహిస్తూ ఉంటుంది. ఆ గోదారి ఉధృతికి సరితూగేలా బూరుగుపూడిలో జనగోదారి ఉప్పొంగింది. చైతన్య కెరటాలతో ఎగసిపడింది. దిక్కులు పిక్కటిల్లేలా సాధికార నినాదాన్ని వినిపించింది. నాలుగున్నరేళ్ల వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనలో బడుగులకు జరిగిన మేలును, అమలు చేసిన సంక్షేమాన్ని గుర్తు చేసుకుంది.

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా వైఎస్సార్ సీపీ రెండు రోజులుగా సామాజిక సాధికార బస్సు యాత్రలు, బహిరంగ సభలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. తొలి రోజున రాజోలు, రెండో రోజు పెద్దాపురంలో జరిగిన ఈ యాత్రలకు జనం పోటెత్తారు. ఈ క్రమంలో మూడో రోజైన ఆదివారం తూర్పు గోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం బూరుగుపూడి సెంటర్‌లో జరిగిన సాధికార యాత్ర, బహిరంగ సభకు ప్రజలు వేలాదిగా వెల్లువెత్తి, సూపర్ సక్సెస్ చేశారు. సంక్షేమ పథకాల అమలు మొదలుకుని రాజ్యాధికారం, సామాజిక న్యాయం వరకూ వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో చేకూరిన లబ్ధిని మంత్రులు, ప్రజాప్రతినిధులు వివరిస్తుంటే ప్రజలు పెద్ద ఎత్తున మద్దతు పలికారు. ర్యాలీ, సభ ఆద్యంతం 'జై జగన్.. జైజై జగన్' నినాదాలతో సభా ప్రాంగణం హోరెత్తింది. వేదికపై ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజాప్రతినిధులు, నేతలను చూస్తుంటే సామాజిక న్యాయానికి నిలువెత్తు నిదర్శనమన్న భావన ప్రజల్లో కలిగింది. బడుగుల బాగు కోసం పరితపిస్తున్న వైఎస్ జగన్‌ను వచ్చే ఎన్నికల్లో మరోసారి భారీ మెజార్టీతో గెలిపించి తిరిగి సీఎంగా చూడాలన్నదే తమ ఆకాంక్షగా ప్రజానీకం నినదించింది.



భారీ ర్యాలీతో బస్సు యాత్రలో పాల్గొన్న నేతలు

ర్యాలీకి అపూర్వ స్పందన

రాజానగరం ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా ఆధ్వర్యాన జరిగిన ఈ బస్సు యాత్రకు అపూర్వ స్పందన లభించింది. యాత్ర ప్రారంభానికి ముందు మంత్రులు, ప్రజాప్రతినిధులు, **నేతలు తొలుత దోసకాయలపల్లి బీసీ కమ్యూనిటీ హాలుకు చేరుకున్నారు. అక్కడి నుంచి బూరుగుపూడి సెంటర్‌లోని సభా ప్రాంగణానికి బైకులు, కార్లతో భారీ ర్యాలీగా బయలుదేరారు. సుమారు 200 కార్లు,** ద్విచక్ర వాహనాల్లో 3,000 మందితో ఈ ర్యాలీ సాగింది. మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు బస్సుపై నిల్చుని ప్రజలకు అభివాదం చెబుతూ సభా ప్రాంగణానికి చేరుకున్నారు. దారి పొడవునా బస్సు యాత్రకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల ప్రజలు ఘన స్వాగతం పలికారు. పార్టీ జెండాలు చేబూనిన యువకులు పెద్ద పెట్టున జై.. జగన్ నినాదాలతో హోరెత్తించారు. జగన్ చిత్రపటాలతో కూడిన మాస్కులు ధరించి సందడి చేశారు. యాత్ర ముగిసే వరకూ డప్పు వాయిద్యాలతో ప్రజలను ఉత్సాహపరిచారు.

కిక్కిరిసిన సభా ప్రాంగణం

నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు భారీ సంఖ్యలో తరలి రావడంతో బూరుగుపూడి సెంటర్ కిక్కిరిసిపోయింది. సభ ప్రారంభం నుంచి ముగిసే వరకూ కదలకుండా నేతల ప్రసంగాలు ఆసక్తిగా విన్నారు. **మంత్రులు మేరుగు నాగార్జున, జోగి రమేష్, ఎంపీ నందిగం సురేష్, ఎమ్మెల్యే** జక్కంపూడి రాజా, వైఎస్సార్ సీపీ యువజన విభాగం ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల రీజినల్ కో ఆర్డినేటర్ జక్కంపూడి గణేష్‌లు సీఎం జగన్ పాలనలో బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనార్టీలకు వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేకూర్చిన లబ్ధిని గణాంకాలతో వివరించడం ఆకట్టుకుంది. చంద్రబాబు పాలనలో ప్రజలకు చేసిన మోసాన్ని ఉదాహరణలతో చెబుతుంటే అది నిజమేనని ప్రజలు మద్దతు పలికారు. బలహీన వర్గాలను చులకనగా చూసిన చంద్రబాబు దుష్పరిపాలనను.. బడుగులకు అగ్రస్థానం, ఆత్మగౌరవంతో కూడిన జీవితాన్ని అందించేలా సీఎం జగన్ తీసుకువచ్చిన సంస్కరణలను వివరిస్తుంటే ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది.

ఆకట్టుకున్న అలీ ప్రసంగం

సినీ నటుడు, ప్రభుత్వ ఎలక్ట్రానిక్ మీడియా సలహాదారు అలీ ప్రసంగం ఆకట్టుకుంది. రాజమహేంద్రవరం, దివంగత జక్కంపూడి రామ్మోహనరావుతో తన అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. 'మన రాజానగరం రాజా.. ఇక్కడ గుద్దితే అక్కడ వినపడాలి..', గణేష్.. సింగిల్ హ్యాండ్.. తగ్గదు కూడా' అంటూ పంచులతో అలరించారు. సభలో మంత్రులు చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, తానేటి వనిత, ఎంపీ పిల్లి సుభాష్‌చంద్రబోస్, ఎమ్మెల్సీలు కుడుపూడి సూర్యనారాయణరావు, కవురు శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి, డీసీసీబీ చైర్మన్ ఆకుల వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

రంగాను చంపిన పార్టీని చిత్తుగా ఓడించాలి

విజయవాడ నగరంలో ఒక ధీరుడు వంగవీటి మోహన్ రంగాను పొట్టన పెట్టుకున్న టీడీపీని, చంద్రబాబును వచ్చే ఎన్నికల్లో తుక్కుగా ఓడించాలి. పేదలకు, పెత్తందార్లకు జరుగుతున్న యుద్ధంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్, రామోజీ, రాధాకృష్ణ, టీవీ5 నాయుడు, లోకేశ్ వీళ్లంతా పెత్తందార్లు. ఢిల్లీ నుంచి వీళ్లందరికీ మద్దతుగా ఒక జాతీయ పార్టీ అడుగు పెట్టబోతోంది. పేదల కోసం ఆరాటపడుతున్న పేదల మనిషైన జగనన్నను ఓడించాలని అందరూ కలసికట్టుగా కుట్రలతో రాబోతున్నారు. మంచిని ప్రేమించాలి. పేదల మనిషి జగనన్నను నిలబెట్టుకోవాలి. చంద్రబాబు సభలకు జనం కరవయ్యారు. ఈ సభకు వచ్చినంత జనం కూడా చంద్రబాబు తిరువూరు సభకు రాలేదు. పవన్ కల్యాణ్ కేవలం అసెంబ్లీలో అడుగు పెట్టేందుకే చంద్రబాబు వెంట ఉంటున్నాడు. ఈ సభ చూస్తే నూటికి నూరు పాళ్లూ ఫ్యాన్ గుర్తుకు తిరుగు లేదనేది స్పష్టం అవుతోంది.

– జోగి రమేష్, గృహ నిర్మాణశాఖ మంత్రి

బాబు హయాంలో అన్నీ మోసాలే..



చంద్రబాబు హయాంలో అన్నీ మోసాలు, దోపిడీయే తప్ప అభివృద్ధి లేదు. రాజకీయాన్ని బాబు వ్యాపారంలా తయారు చేశారు. చంద్రబాబు లేని కంపెనీలు సృష్టించి, రూ.371 కోట్లు దోచుకుని, అడ్డంగా దొరికి రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు వెళ్లాడు. జగన్‌పై వ్యతిరేకత వచ్చిందని అంటున్నాడు. నువ్వు అంత వీరుడివైతే పవన్‌ను తీసుకువచ్చి దిగజారుడు రాజకీయాలు ఎందుకు చేస్తున్నావు?

– నందిగం సురేష్, ఎంపీ

అర్హులందరికీ పింఛన్లు

- హోం మంత్రి తానేటి వనిత
- కోలాహలంగా వైఎస్సార్ పింఛన్ కానుక పంపిణీ

కొవ్వూరు: మధ్యవర్తుల ప్రమేయం, ఎవరి సిఫారసులూ అవసరం లేకుండా అర్హులందరికీ పింఛన్లు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదేనని రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత అన్నారు. పట్టణంలోని సంస్కృత పాఠశాల ప్రాంగణంలో ఆదివారం సాయంత్రం వైఎస్సార్ పింఛన్ కానుక పంపిణీ కార్యక్రమం కోలాహలంగా జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి వనిత మాట్లాడుతూ, గత టీడీపీ ప్రభుత్వంలో పింఛన్లు పొందాలంటే రోజుల తరబడి నిరీక్షించాల్సి వచ్చేదని, సిఫారసు ఉన్న వారికే పింఛన్లు మంజూరు చేసే దుస్థితి ఉండేదని గుర్తు చేశారు. ఇప్పుడు సీఎం జగన్ పాలనలో పార్టీలతో సంబంధం లేకుండా అర్హత ఉన్న వారందరికీ ఒకటో తేదీ తెల్లవారక ముందే వలంటీర్లు నేరుగా ఇంటికే తెచ్చి పింఛన్ అందిస్తున్నారన్నారు. టీడీపీ హయాంలో పంచాయతీ, మున్సిపల్ కార్యాలయాల వద్ద పడిగాపులు పడాల్సి వచ్చేదన్నారు. ప్రజలందరి ముఖాల్లో సంతోషం చూడాలని కోరుకుంటున్న సీఎం జగన్‌ను వచ్చే ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించాలని మంత్రి వనిత కోరారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బావన రత్నకుమారి మాట్లాడుతూ, ఇచ్చిన మాట ప్రకారం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పింఛనును రూ.3వేలకు పెంచారన్నారు. అన్ని వర్గాల శ్రేయస్సుకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఆయనను ఆశీర్వదించాలని కోరారు. అనంతరం పెంచిన పింఛన్లను మంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ గండ్రోతు అంజనీదేవి, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు రుత్తల భాస్కరరావు, పార్టీ పట్టణ గౌరవాధ్యక్షుడు నగళ్లపాటి శ్రీనివాస్, పార్టీ మండల అధ్యక్షుడు సుంకర సత్యనారాయణ, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



పింఛను అందజేస్తున్న మంత్రి తానేటి వనిత

కోడిపందేలను కట్టడి చేయాలి



సీటీఆర్ఐ (రాజమహేంద్రవరం): హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం సంక్రాంతి పండగ సీజన్‌లో కోడిపందేల నిషేధాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని కలెక్టర్ కె.మాధవీలత ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీనికోసం జిల్లా, డివిజన్, మండల, గ్రామ స్థాయి కమిటీ సభ్యులతో సంయుక్త తనిఖీలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. కోడి పందేలను అడ్డుకునేందుకు జిల్లా నుంచి గ్రామ స్థాయి వరకూ సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పూర్తి సమన్వయంతో పని చేయాలని సూచించారు. దీనిపై పూర్తి స్థాయి నివేదిక సమర్పించాలని రాజమహేంద్రవరం ఆర్‌డీఓ, కొవ్వూరు సబ్ కలెక్టర్లను ఆదేశించారు. డివిజన్, మండల, గ్రామ స్థాయిల్లో నిర్వహించిన అవగాహన కార్యక్రమాలు, కోడిపందేల బరులు ఏర్పాటు చేసిన మైదానాలు, కాక్‌పిట్‌లు, సంబంధిత స్థల యజమానులు, నిర్వాహకులపై నమోదు చేసిన కేసులు, అరెస్టయిన వ్యక్తులు, పట్టుబడిన డబ్బు, స్వాధీనం చేసుకున్న కోడి పుంజులు, కత్తులు సహా వివిధ మాధ్యమాల్లో వచ్చిన కథనాల ప్రకారం తీసుకున్న చర్యలపై ఈ నెల 25 వరకూ ప్రతి రోజూ నివేదిక అందజేయాలని సూచించారు. ఆయా కమిటీలు తీసుకున్న చర్యలను వీడియో, రాతపూర్వక ఫార్మాట్‌లో అందించాలన్నారు. గత ఏడాది కోడిపందేలు జరిగిన చోట తనిఖీలు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. కోడిపందేల నిర్వాహకులపై బైండ్ ఓవర్ కేసులు నమోదు చేసి, భారీ మొత్తంలో జరిమానా విధిస్తామని ఎస్పీ పి.జగదీష్ తెలిపారు. ఎక్కడైనా బరులు ఏర్పాటు చేస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. కోడిపందేలు, జూదాల వంటి చట్ట విరుద్ధమైన కార్యకలాపాలలో పాల్గొనడం, ప్రోత్సహించడాన్ని నేరంగా పరిగణిస్తామని హెచ్చరించారు.

ప్రయత్నశీలునికే భగవదనుగ్రహం



సామవేదం షణ్ముఖశర్మ

ఆల్కాట్‌తోట (రాజమహేంద్రవరం రూరల్): చిత్తశుద్ధితో, లోపరహితంగా, యథాశక్తి ప్రయత్నించినప్పుడే కార్యం సఫలీకృతమవుతుందని, ప్రయత్నశీలునికే భగవదనుగ్రహం లభిస్తుందని సమన్వయ సరస్వతి సామవేదం షణ్ముఖశర్మ అన్నారు. హిందూ సమాజంలో శ్రీరామాయణ ప్రవచనాన్ని ఆయన 26వ రోజైన ఆదివారం కొనసాగించారు. పురుషకారం ఉంటేనే దైవానుగ్రహం కలుగుతుందన్నారు. దక్షిణ దిశగా అంగద, హనుమదాది వానర వీరులు ఎంత గాలించినా సీత జాడ లభ్యం కాలేదని, వారు నిరాశకు గురైనప్పుడు హనుమ వారిలో ఉత్సాహం నింపుతాడని అన్నారు. 'సీతాన్వేషణకు వానర వీరులను నాలుగు దిక్కులకు పంపారు. వారిలో అంగదుని నాయకత్వంలో హనుమదాది వీరులు బయలుదేరుతున్నప్పుడు హనుమంతునితో సుగ్రీవుడు నీ గమన శక్తి ఎంతటిదో, బుద్ధిశక్తి కూడా అంతటి గొప్పదేనని, దేశకాల పరిస్థితులను అనుసరించి నిర్ణయం తీసుకోవాలని చెబుతాడు. శ్రీరాముడు తన నామాంకితమైన సువర్ణాంగుళీయకాన్ని హనుమకు ఇస్తాడు. ఆ సమయంలో రాముడు హనుమకు తారక మంత్రాన్ని ఇచ్చినట్టు వ్యాసుడు పురాణాల్లో పేర్కొన్నాడు' అని సామవేదం వివరించారు. ఆకలిదప్పులతో అలసి ఉన్న వానరులకు తపస్విని స్వయంప్రభ ఆతిథ్యం ఇస్తుందని, రామాయణంలో కౌసల్య, శబరి, అనసూయ, స్వయంప్రభ వంటి ఎందరో తపస్వినులు కనపడతారని, ఆ కాలంలో స్త్రీకి అత్యున్నత గౌరవం లభించేదని చెప్పారు. వానరుల ద్వారా జటాయువు మరణ వార్తను అతడి సోదరుడు సంపాతి వింటాడని, సీతాదేవి లంకలో ఉన్న వార్తను సంపాతి ద్వారా తెలుసుకున్న వానరవీరులు సంతోషభరితులవుతారని వివరించారు. సామవేదం తన కిష్కింధ కాండ ప్రవచనం ముగించి, సుందర కాండలోకి ప్రవేశించారు. హనుమ మంత్రమూర్తి అని, ఆయనను అనుసరించి వెళ్తే మనల్ని దివ్యశక్తి కాపాడుతుందని అన్నారు. భూమిపై, అంతరిక్షంలో, ఆకాశాన హనుమకు వాయుదేవుని గమనశక్తి ఉందని సామవేదం వివరించారు.

సంక్రాంతి స్పెషల్

- ప్రత్యేక సర్వీసులు సిద్ధం చేస్తున్న ఆర్టీసీ
- 4 డిపోల నుంచి 68 బస్సులు
- 10న హైదరాబాద్ నుంచి ప్రారంభం
- జిల్లా నుంచి తిరుగు ప్రయాణానికి 100 ప్రత్యేక బస్సులు

రాజమహేంద్రవరం సిటీ: సంక్రాంతి అంటేనే అందరికీ పెద్ద పండగ వచ్చినట్టుగా ఉంటుంది. ఉపాధి కోసం ఎక్కడెక్కడికో ఎగిరిపోయిన వారు.. ఈ పండగ వేళ.. తిరిగి రెక్కలు కట్టుకుని సొంతూళ్లలో వాలిపోతారు. ముచ్చటగా మూడు రోజులు జరిగే ఈ పండగకు పాఠశాలలకు సెలవులు కూడా రావడంతో.. చాలా మంది కాస్త ముందుగానే స్వస్థలాలకు చేరుకుని, కుటుంబ సభ్యులతో ఆనందంగా గడిపి.. ఆ జ్ఞాపకాలను పదిలపరచుకుంటూ తిరిగి ఉపాధి బాట పడుతూంటారు. ఈ నేపథ్యంలో పండగ ప్రయాణం సులభతరం చేసేందుకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపడానికి రంగం సిద్ధం చేసింది. దీనివలన ప్రైవేటు బస్సుల దోపిడీకి కాస్త కళ్లెం పడటంతో పాటు, ఆర్టీసీకి కూడా గణనీయంగా ఆదాయం సమకూరనుంది.

మన జిల్లా నుంచి అత్యధికులు హైదరాబాద్‌లో ఉంటున్నారు. వారి సౌకర్యార్థం అక్కడి నుంచి ఈ నెల 10న బస్సు సర్వీసులు ప్రారంభించనుంది. దీని కోసం జిల్లాలోని నాలుగు డిపోల నుంచి 68 ఎక్స్‌ప్రెస్, అల్ట్రా డీలక్స్, సూపర్ లగ్జరీ ప్రత్యేక బస్సులను సిద్ధం చేసింది. వీటికి ముందస్తు రిజర్వేషన్లు కూడా ఇప్పటికే ప్రారంభించారు. ఈ ప్రత్యేక బస్సులు 10వ తేదీకి హైదరాబాద్ చేరుకుని అక్కడ ప్రయాణికులను ఎక్కించుకుని జిల్లాలోని ఆయా డిపోలకు చేరుతాయని జిల్లా ప్రజా రవాణా అధికారి (డీపీటీఓ) షర్మిల అశోక తెలిపారు. జిల్లాలోని నాలుగు డిపోల నుంచి ప్రతి రోజూ హైదరాబాద్‌కు 12 బస్సులు నడుస్తున్నాయి. వీటికి అదనంగా సంక్రాంతి సందర్భంగా 10 నుంచి 13వ తేదీ వరకూ ప్రత్యేక బస్సులు నడుపుతున్నారు. హైదరాబాద్‌తో పాటు విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు తదితర నగరాలకు కూడా ప్రత్యేక బస్సులు నడపనున్నారు. గత ఏడాది 63 ప్రత్యేక బస్సులు నడపగా, ఈ ఏడాది మరో 5 బస్సులు పెంచారు.

తిరుగు ప్రయాణానికీ ఏర్పాట్లు

సంక్రాంతి పండగ అనంతరం జిల్లా నుంచి తిరుగు ప్రయాణమయ్యే వారి కోసం జిల్లా నుంచి 100 ప్రత్యేక బస్సులు నడపనున్నారు. హైదరాబాద్ సహా తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు విశాఖపట్నం,, విజయవాడ నగరాలకు వీటిని నడుపుతారు. ఇవి ఈ నెల 16 నుంచి అందుబాటులో ఉంటాయి. వీటికి ఈ నెల 11 నుంచి ఆన్‌లైన్‌లో ముందస్తు రిజర్వేషన్లు ప్రారంభించనున్నారు.

గత ఏడాది సంక్రాంతి సందర్భంగా జిల్లా నుంచి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు 214 ఆర్టీసీ బస్సుల రాకపోకలు జరిగాయి. వీటిని హైదరాబాద్, భద్రాచలం, విశాఖపట్నం, విజయవాడలకు 1,46,746 కిలోమీటర్ల దూరం నడిపి, రూ.51 లక్షల ఆదాయం సాధించారు.

'స్పెషల్ బాదుడు' లేకుండానే..

2021కి ముందు ఏపీఎస్ ఆర్టీసీ సంస్థగా కొనసాగుతున్న సమయంలో వివిధ పండగల వేళ అదనపు చార్జీలతో ప్రత్యేక బస్సులు నడిపేవారు. ఇది తలకు మించిన భారం కావడంతో.. ప్రత్యేక బస్సుల పేరు చెబితే ప్రయాణికులు వెనుకాడే పరిస్థితి ఉండేది. ఆర్టీసీని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో విలీనం చేసిన తరువాత ప్రత్యేక బస్సులపై 'అదనపు వడ్డన'కు స్వస్తి పలికారు. ప్రయాణికులపై ఎటువంటి భారం పడకుండా సాధారణ టిక్కెట్టు చార్జీతోనే ప్రత్యేక బస్సులు నడపాలని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టంగా ఆదేశించింది. ఈ మేరకు ఎన్ని ప్రత్యేక బస్సులు నడిపినా రెగ్యులర్ బస్సుల్లో మాదిరిగానే చార్జీ వసూలు చేస్తున్నారు.



సంక్రాంతి స్పెషల్ సర్వీసులు ఇలా..

బస్సు డిపోలు	2023లో	2024లో
రాజమహేంద్రవరం	40	42
గోకవరం	13	16
కొవ్వూరు	7	7
నిడదవోలు	3	3
మొత్తం	63	68

రద్దీకి అనుగుణంగా మరిన్ని బస్సులు



తెలంగాణతో పాటు మన రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు సంక్రాంతి ప్రత్యేక బస్సులు నడపనున్నాం. ప్రయాణికుల అవసరాలను గుర్తించి బస్సులు ఏర్పాటు చేస్తున్నాం. సంక్రాంతి పర్వదినాల్లో సిబ్బంది 24 గంటలూ అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తారు. ప్రయాణికుల రద్దీ పెరిగితే మరిన్ని ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తాం. వీటిని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలి.

– షర్మిల అశోక, జిల్లా ప్రజా రవాణా అధికారి

క్లుప్తంగా

అనుమానాస్పదంగా వ్యక్తి మృతి

ఆలమూరు: మండలంలోని చింతలూరులో బొక్కా సోమరాజు (35) అనుమానాస్పదంగా మృతి చెందినట్లు ఆలమూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఎస్సై ఎల్.శ్రీను నాయక్ కథనం ప్రకారం.. సోమరాజు ఆదివారం కనిపించకపోవడంతో ఏమయ్యాడంటూ స్థానికులు ఇంటికి వచ్చి తలుపులు తీసి పరిశీలించారు. అప్పటికే నేలపై అపస్మారక స్థితిలో పడి ఉండటంతో స్థానికులు సమీపంలోని వైద్యులను తీసుకురాగా అప్పటికే మృతి చెందినట్లు వారు నిర్ధారించారు. మూడు రోజుల కిందట గ్రామంలో ఒకరితో గొడవ పడ్డాడని, ఆ సమయంలో తగిలిన గాయాల వల్లే మృతి చెందాడని కొందరు చెబుతున్నారు. అయితే అనారోగ్యం కారణంగా సోమరాజుకు హఠాత్తుగా గుండెపోటు వచ్చి మృతిచెంది ఉండవచ్చని మరికొందరు అంటున్నారు. సోమరాజు మృతి పట్ల గ్రామంలో పలు ఆరోపణలు రావడంతో ఎస్సై శ్రీను నాయక్ అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మండపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

తల్లిదండ్రుల చెంతకు పిల్లలు



పోలీసుల సంరక్షణలో ఉన్న బాలలు

కాకినాడ క్రైం: కుటుంబ సభ్యులపై అలిగి, ఊరి నుంచి పారిపోయి వచ్చిన ఇద్దరు పిల్లల్ని కాకినాడ టూ టౌన్ పోలీసులు క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ వివరాలను సీఐ నాగేశ్వర్ నాయక్ ఆదివారం ఓ ప్రకటనలో వివరించారు. సత్యసాయి జిల్లా ఎస్పీ కుంటకు చెందిన షేక్ సమీర్, మహమ్మద్ ఇస్మాయిల్ అనే 13 ఏళ్ల వయసున్న ఇద్దరు బాలలు శనివారం రాత్రి టౌన్ రైల్వే స్టేషన్‌లో సంచరిస్తున్నారు. వీరిని టూ టౌన్ పోలీసులు గమనించారు. వారిని ఆరా తీయగా.. తమ తల్లిదండ్రులపై అలిగి రైలు ఎక్కి కాకినాడకు చేరుకున్నట్టు పిల్లలు తెలిపారు. దీంతో వారిని సీఐ, ఆయన బృందం చేరదీశారు. ఆహారం లేక నీరసంగా ఉన్న వారికి భోజనం పెట్టించారు. వారి ఆరోగ్య స్థితిని నిర్ధారించుకునేందుకు వైద్య పరీక్షలు చేయించారు. సొంత ఖర్చులతో నూతన వస్త్రాలు కొనిచ్చి, కౌన్సెలింగ్ నిర్వహించారు. వారి తల్లిదండ్రులను కాకినాడకు పిలిపించారు. ఆదివారం రాత్రి కాకినాడ టూ టౌన్ పోలీసు స్టేషన్‌లో బాలలను సురక్షితంగా వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. కాకినాడకు చేరిన బాలలను తిరిగి వారి తల్లిదండ్రుల చెంతకు చేర్చడంతో పాటు, వారి బాగోగులపై ప్రత్యేక శ్రద్ధ చూపిన సీఐ నాయక్, ఆయన బృందాన్ని ఎస్పీ సతీష్‌కుమార్ అభినందించారు.

సన్నద్ధత ఉంటే విజయం వెంటే..

- గాడాలలో 'సాక్షి' స్పెల్‌బీ సెమీ ఫైనల్స్
- ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల విద్యార్థుల హాజరు
- పోటీ పరీక్షలకు ఉపయుక్తం అంటున్న తల్లిదండ్రులు

మధురపూడి: అవగాహన ఉంటే ఏ పరీక్షల్లోనైనా విజయం సాధించవచ్చు.. ముందస్తు సన్నద్ధతతో అసాధ్యాన్నైనా సుసాధ్యం చేయవచ్చు.. అచ్చం అలానే ఇంగ్లిష్ అంటే భయం పోగొట్టి, ఆ భాషపై పట్టు సాధించేందుకు, పోటీ పరీక్షల్లో ఉత్సాహంగా పాల్గొనేందుకు 'సాక్షి' మీడియా ఆధ్వర్యంలో నిర్వహించిన స్పెల్ బీ సెమీ ఫైనల్స్ ఆదివారం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. దీనికి కోరుకొండ మండలం గాడాలలోని లారల్ హై గ్లోబల్ స్కూల్ వేదికైంది. ఈ పరీక్షలకు ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లోని 20 విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు హాజరయ్యారు. వీరి వెంట తల్లిదండ్రులూ వచ్చారు. నాలుగు కేటగిరీల్లో నిర్వహించిన 'సాక్షి' స్పెల్‌బీ పరీక్ష ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ జరిగింది. ఈ పరీక్షలకు 365 మంది విద్యార్థులు హాజరయ్యారు. కేటగిరి-1లో ఒకటి, రెండు తరగతులు, కేటగిరి-2లో 3, 4 తరగతులు, కేటగిరి-3లో 5, 6, 7 తరగతులు, కేటగిరి-4లో 8, 9, 10 తరగతుల విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. విద్యార్థుల్లో దాగిన ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ఈ పరీక్షలు దోహదపడ్డాయని తల్లిదండ్రులు అభిప్రాయం వ్యక్తం చేశారు. స్పెల్ బీ ద్వారా పోటీ పరీక్షలను దీటుగా ఎదుర్కోవడానికి అవగాహన ఏర్పడిందని అన్నారు. దీనివల్ల విద్యార్థుల్లో నూతనోత్సాహం వచ్చిందని అభిప్రాయపడ్డారు. స్పెల్ బీ నిర్వహించిన 'సాక్షి' యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ పరీక్షలను లారల్ హైగ్లోబల్ స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ రవికుమార్ సుంకర, 'సాక్షి' రీజినల్ మేనేజర్ (అడ్మిన్) ఎస్.రమేష్‌రెడ్డి, 'సాక్షి' యాడ్స్ రీజినల్ మేనేజర్ కొండలరావు పర్యవేక్షించారు. లారల్ హైగ్లోబల్ స్కూల్ సహకారం అందించింది. దీనికి డ్యూక్స్ వ్యాపి ప్రెజెంటింగ్ స్పాన్సరర్‌గా, ట్రిప్స్ ఇంటర్నేషనల్ స్కూల్ అసోసియేట్ స్పాన్సరర్‌గా వ్యవహరించాయి.



గాడాల లారల్ గ్లోబల్ హైస్కూల్‌లో 'సాక్షి' స్పెల్‌బీ పరీక్ష రాస్తున్న విద్యార్థులు

మంచి పట్టు సాధించవచ్చు



'సాక్షి' స్పెల్ బీ పరీక్షతో విద్యార్థులు ఇంగ్లిష్ భాషపై పట్టు సాధించవచ్చు. తద్వారా మంచి భవిష్యత్ ఏర్పరచుకోవచ్చు. ఆంగ్లంలో స్పెల్లింగ్స్ చాలా ముఖ్యం. ఈ పరీక్ష ద్వారా వ్యాకరణంపై సంపూర్ణమైన పట్టు పొందవచ్చు. దీనివల్ల పోటీ పరీక్షలను దీటుగా ఎదుర్కోవచ్చు. ఉభయ గోదావరి జిల్లాల్లోని 365 మంది విద్యార్థులు, 350 మందికి పైగా పేరెంట్స్ పాల్గొనడం సంతోషంగా ఉంది.

– రవికుమార్ సుంకర, మేనేజింగ్ డైరెక్టర్, లారల్ హైగ్లోబల్ స్కూల్, గాడాల

ఇంగ్లిష్‌పై ఆసక్తి పెరుగుతోంది



ఈ పరీక్ష ద్వారా విద్యార్థులకు ఇంగ్లిష్‌పై ఆసక్తి ఏర్పడింది. భాషా నైపుణ్య సామర్థ్యాలు పెరుగుతాయి. పిల్లలు ఇంప్రూవ్ కావడానికి ఇదో చక్కని వేదిక. మా పిల్లలు ఈ పరీక్ష రాయడంతో ఆంగ్లంపై మంచి పట్టు సాధిస్తారనే నమ్మకం వచ్చింది. విదేశాల్లో ఉన్నత చదువులు చదవడానికి అవసరమైన అవగాహన ఏర్పడింది.

– పెమ్మరాజు కిశోర్, పేరెంట్, రాజమహేంద్రవరం

భవిష్యత్తుకు బాటలు



'సాక్షి' స్పెల్ బీ పరీక్ష రాయడం ద్వారా నాలెడ్జ్ పెరిగింది. ఇంగ్లిష్‌లో వకాబులరీ ముఖ్యం. చాలా పదాలు నేర్చుకోవడానికి, స్పెల్లింగ్ మిస్టేక్స్ రాకుండా జాగ్రత్త పడటానికి ఇది చక్కని అవకాశంగా మారింది. ఈ భాష పట్ల మంచి పట్టు సాధించాను. అలాగే నైపుణ్యం పెరిగింది. ఇది భవిష్యత్తుకు బాటలు వేస్తుంది.

– హర్షల్ జైన్, 9వ తరగతి, ట్రిప్స్ ఇంటర్నేషనల్ స్కూల్, రాజమహేంద్రవరం

స్పెల్లింగ్ మిస్టేక్స్ రాకుండా..



'సాక్షి' స్పెల్‌బీ పరీక్ష ద్వారా ఇంగ్లిష్‌లో స్పెల్లింగ్ మిస్టేక్స్ రాకుండా ఎలా చెప్పాలో తెలిసింది. స్పెల్లింగ్ అనేది ఇంగ్లిషులో చాలా ముఖ్యం. మిస్టేక్స్ వస్తే పోటీ పరీక్షల్లో రాణించడం కష్టం. స్పెల్‌బీ పరీక్ష ద్వారా నైపుణ్యం పెరిగింది.

– బృందా, ఫస్ట్ క్లాస్ విద్యార్థిని, శ్రీగౌతమి స్కూల్, రాజమహేంద్రవరం

పరీక్షలంటే భయం వీడేందుకు..



స్పెల్‌బీ పరీక్ష ద్వారా ఇంగ్లిషు భాషపై సంపూర్ణ అవగాహన పెంపొందించుకున్నాను. అలాగే పోటీ పరీక్షలంటే భయం పోయింది. అనేక పదాలు నేర్చుకోవడానికి, స్పెల్లింగ్ మిస్టేక్స్ రాకుండా చూసుకోవడానికి అవగాహన ఏర్పడింది. భవిష్యత్‌లో ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుంది.

– చరిత, రెండో తరగతి విద్యార్థి, ఆదిత్య స్కూల్, రాజమహేంద్రవరం

అనేక అంశాలు తెలిశాయి



ఈ పరీక్షలో పాల్గొనడం వల్ల అనేక అంశాలు తెలిశాయి. స్పెల్లింగ్స్, గ్రామర్‌పై మరింత అవగాహన వచ్చింది. ఈ పరీక్షలకు కొన్ని రోజులపాటు ప్రిపేర్ అయ్యాను. సెమీ ఫైనల్స్‌లో పాల్గొనడం సంతోషంగా ఉంది.

– పెమ్మిరాజు ఆర్యశ్రీకృతి, ఒకటో తరగతి, ఇండియన్ పబ్లిక్ స్కూల్, రాజమహేంద్రవరం

విదేశీ విద్యకు ఉపయోగకరం



విదేశీ విద్యకు ఈ పరీక్ష ఎంతో ఉపయోగకరం. ఇంగ్లిష్ నేర్చుకోవడానికి దోహదపడుతోంది. వ్యాకరణంలో కొన్ని విషయాలు తెలుసుకున్నా. పరీక్ష రాయడం ద్వారా మంచి భవిష్యత్‌ను పొందడానికి బాటలు వేసుకుంటాను.

– బి.రాహుల్, 8వ తరగతి విద్యార్థి, ఆదిత్య స్కూల్, కాకినాడ

పేదలకు అండగా జగనన్న

- దోపిడీ వర్గాలకు చంద్రబాబు దాసోహం
- సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున



మాట్లాడుతున్న మంత్రి మేరుగ నాగార్జున

మధురపూడి (కోరుకొండ): ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పేదలకు అండగా నిలిస్తే, టీడీపీ అధినేత చంద్రబాబు దోపిడీ వర్గాలకు దాసోహం అయ్యారని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున అన్నారు. ఆదివారం కోరుకొండ మండలం బూరుగుపూడిలో సామాజిక సాధికార యాత్ర సందర్భంగా తొలుత దోసకాయలపల్లి బీసీ సామాజిక భవనంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆలోచనలకు అనుగుణంగా జగనన్న పాలన సాగిస్తున్నారన్నారు. పేదల అభివృద్ధి, సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ అనేక మార్పులు తీసుకొచ్చారని అన్నారు. కులం, మత, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందిస్తున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చేదోడుగా నిలుస్తూ వారి సంక్షేమానికి బాటలు వేస్తున్నారని తెలిపారు. పేదల చదువుకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చి, ప్రభుత్వ పాఠశాలలను అన్ని విధాలా ప్రగతి బాట పట్టించారని వివరించారు. సర్కారు బడుల్లో ఆంగ్ల భాష బోధన ద్వారా 26 లక్షల మంది విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఏర్పడుతోందన్నారు. సంక్షేమ పథకాలకు చంద్రబాబు అండ్ కో మోకాలడ్డుతుందని దుయ్యబట్టారు. అమరావతిలో 47 వేలాది మందికి ఇళ్ల పట్టాలిస్తే కోర్టు నుంచి స్టే ఆర్డర్ తెచ్చిన దుర్బుద్ధి చంద్రబాబుది కాగా, పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించిన ఘనత జగనన్నదని కొనియాడారు. రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్‌చంద్రబోస్ మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంలా భావించి హామీలన్నీ అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ నిలుస్తారన్నారు. 24 కోట్ల జనాభా ఉన్న ఉత్తర ప్రదేశ్‌లో 20 లక్షల మందికి మాత్రమే ఇళ్ల స్థలాలిస్తే, 5 కోట్ల జనాభా ఉన్న ఏపీలో కేవలం నాలుగున్నరేళ్లలో 30.60 లక్షల మంది పేదలకు ఇళ్ల పట్టాలను అందించిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదని అన్నారు. హోం శాఖ మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ రాష్ట్రంలో సామాజిక విప్లవాన్ని తీసుకొచ్చిన ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. ఎంపీ నందిగం సురేష్, ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, ఎమ్మెల్సీలు కుడుపూడి సూర్యనారాయణ, కవురు శ్రీనివాస్, సినీ నటుడు అలీ, వైఎస్సార్ సీపీ పీఏసీ సభ్యురాలు జక్కంపూడి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

తెలుగు తోరణం.. సంస్కృతికి దర్పణం

- అంతర్జాతీయ తెలుగు మహాసభల్లో వక్తలు
- వైభవంగా ముగిసిన కార్యక్రమాలు
- అమ్మభాషను కాపాడుకోవాలి: అందరి మాట



సభలో న్యాయమూర్తి ఆకుల వెంకటశేషసాయి దంపతులకు సన్మానం చేస్తున్న నిర్వాహకులు



అభినవ రాజరాజనరేంద్రుడు బిరుదుతో చైతన్యరాజును సత్కరిస్తున్న ప్రముఖులు

రాజానగరం: తెలుగు భాషా తోరణం.. మన సంస్కృతిని చాటే దర్పణం.. అమ్మభాషను కాపాడుకుంటేనే అందరి మనుగడ సాధ్యమంటూ అంతర్జాతీయ తెలుగు మహాసభల్లో వక్తలు ముక్తకంఠంతో చెప్పారు. మాతృభాష ఔన్నత్యాన్ని చాటిచెబుతూ తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రరం సమీపంలోని గైట్ ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలో మూడు రోజుల పాటు నిర్వహించిన అంతర్జాతీయ తెలుగు మహాసభలు ఆదివారంతో వైభవంగా ముగిశాయి. ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షుడు గజల్ శ్రీనివాస్, చైతన్య విద్యా సంస్థల చైర్మన్ కేవీవీ సత్యనారాయణరాజు (చైతన్యరాజు)ల సంయుక్త ఆధ్వర్యంలో సంక్రాంతి ముందుగానే వచ్చిందా అనేరీతిలో ముచ్చట గొలిపేలా తెలుగు సంబరాలు జరిగాయి. మూడు రాష్ట్రాల గవర్నర్లు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పీఠాధిపతులతో పాటు ఎందరో ప్రముఖులు హాజరైన ఈ సభల్లో అందరిదీ మాట ఒక్కటే.. భాషా ఉనికిని కాపాడుకునేందుకు సభలు, సదస్సులతో సరిపోదని, ప్రధానంగా ఇంటి నుంచే చైతన్యం రావాలన్నారు. భాషలెన్ని వచ్చినా గాని, తల్లిదండ్రులు ఇంట్లో ఉన్న సమయంలో మాతృభాషలో సంభాషిస్తుంటే తమ బిడ్డలకు కూడా తెలుగుపై మక్కువ పెరుగుతుందన్నారు.

తల్లిభాషను నిర్లక్ష్యం చేయవద్దు

ఆదివారం ఈ సభల ముగింపు కార్యక్రమంలో రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి ఆకుల వెంకటశేషసాయి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో అమ్మ భాష పరిరక్షణకు మాతృమూర్తులే నడుంబిగించాల్సిన అవసరం ఉందని అన్నారు. మనిషి జీవన పయనం అమ్మ పొత్తిళ్ల నుంచే ప్రారంభం కావడమే కాకుండా బిడ్డకు మొదటి గురువు అమ్మే కాబట్టి మనభాష పరిరక్షణ బాధ్యత వారిపైనే ఉందన్నారు. ఎన్ని భాషలైనా నేర్చుకోండి, కానీ తల్లి భాషను మాత్రం నిర్లక్ష్యం చేయకండని ఆయన సూచించారు. తల్లి భాష రాకపోతే ఏ ఇతర భాష కూడా రాదనే విషయాన్ని తెలుసుకోవాలంటూ 'అన్య భాషలు నేర్చి ఆంధ్రంబు రాదంటూ సకిలించు ఆంధ్రుడా చావ వెందుకురా ..' అన్న కాళోజీ నారాయణరావు మాటలను ప్రస్తావించారు. ఏజాతి అయితే తమ భాషను, సంస్కృతిని రక్షించుకోదో ఆ జాతి మనుగడ ఉండదని ఏనాడో గాంధీ మహాత్ముడు చెప్పారన్నారు. మరో హైకోర్టు న్యాయమూర్తి వి.దుర్గాప్రసాద్ ప్రసంగిస్తూ ఇటువంటి సదస్సులు ప్రభుత్వమే ప్రతి ఏటా ఏదో ఒక జిల్లాలో నిర్వహించాలని సూచిస్తానన్నారు. ప్రతి గృహంలో మాతృ భాషలో మాట్లాడాలని, అప్పుడే వారసులకు కూడా భాషపై మమకారం, పట్టు వస్తాయన్నారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ తేనెలొలుకు భాష తెలుగు అని, ఈ భాషను ఆదరించడం, బిడ్డలకు నేర్పించడం తల్లిదండ్రుల బాధ్యతన్నారు.

'అభినవ రాజరాజనరేంద్రుడు' బిరుదు ప్రదానం

అంతర్జాతీయ తెలుగు మహాసభల నిర్వహణలో ఒకరిగా ఉన్న చైతన్య విద్యా సంస్థల చైర్మన్ కేవీవీ సత్యనారాయణరాజు (చైతన్యరాజు)కు 'అభినవ రాజరాజనరేంద్రుడు' బిరుదు ప్రదానం చేస్తున్నట్లు ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షుడు గజల్ శ్రీనివాస్ ప్రకటించారు. ఈ మేరకు ముఖ్య అతిథిగా పాల్గొన్న నాగాలాండ్ గవర్నర్ లా. గణేశన్ చేతుల మీదుగా ఆయనను గజమాలతో సత్కరించి, సన్మాన పత్రాన్ని బహూకరించారు. కళలను పోషించడంలో రాజులు పేరొందిన వారని, ఆ సంప్రదాయాన్ని ఈ మహాసభల నిర్వహణ ద్వారా చైతన్యరాజు పేరొందారన్నారు. 'తెలుగోళ్లం, తెలుగోళ్లం, పిడుగులతో ఆటలాడు పిల్లగాళ్లం..' అంటూ స్వరరచనతో ప్రముఖ రచయిత జొన్నవిత్తుల ఆలపించిన గేయానికి త్వరలోనే తాను బాణీలు కడతానని, ఎవరికీ ఇవ్వొద్దని గజల్ శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. సమావేశంలో ఎమ్మెల్యే, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జక్కంపూడి రాజా, ఎమ్మెల్సీ ఐవీ రావు, సినీనటుడు ఆలీ, విజయ మిల్క్ డైరీ ఎండీ చలసాని ఆంజనేయులు, టీవీనటులు తదితరులు పాల్గొన్నారు.

రండి.. ప్రతిభ చాటుదాం

- 7, 10 తరగతులకు ఈఈఎంటీ పరీక్ష
- మెరిట్ టెస్ట్ దరఖాస్తులకు నేడే ఆఖరి తేదీ



పదో తరగతి విద్యార్థులు

రాయవరం: విద్యార్థుల్లో ప్రతిభను ప్రోత్సహించేందుకు పలు స్వచ్ఛంద సంస్థలు సహకారం అందిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎడ్యుకేషనల్ ఎపిఫనీ మెరిట్ టెస్ట్ (ఈఈఎంటీ) సంస్థ విద్యార్థులకు ఏటా ప్రతిభా పరీక్షలు నిర్వహిస్తుంది. ప్రభుత్వ పాఠశాలల్లోని 7, 10 తరగతుల విద్యార్థులకు కోవిడ్‌కు ముందు ఆఫ్‌లైన్‌లో, తర్వాత నుంచి ఆన్‌లైన్‌లో ఈ ఉచిత పరీక్ష చేపడుతోంది. ఈ మెరిట్ టెస్ట్‌కు హాజరు కావాలని ఇప్పటికే విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈ నెల 23న ప్రిలిమ్స్, 31న మెయిన్స్ పరీక్షలను 'కోడ్ తంత్ర' సాఫ్ట్‌వేర్ ద్వారా నిర్వహిస్తారు. విద్యార్థులు ఇంటి వద్దే లేదా పాఠశాలలో పరీక్ష రాసే వెసులుబాటును సంస్థ కల్పిస్తోంది. దీనికి గాను ఆన్‌లైన్ దరఖాస్తులకు ఈ నెల 8వ తేదీ సోమవారం తుది గడువుగా నిర్ణయించారు. httpr://educationaepiphany.orfeemt2024/refirtration.php లింక్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.

సిలబస్ ఏంటంటే..

7, 10 తరగతుల విద్యార్థులకు రాష్ట్ర అకడమిక్ క్యాలెండర్ 2023–24 ప్రకారం డిసెంబర్‌లో పూర్తయిన సిలబస్‌పై 80 శాతం ప్రశ్నలు, జనరల్ నాలెడ్జ్‌పై 20 శాతం ప్రశ్నలు ఇస్తారు. తెలుగు, ఇంగ్లిష్ మీడియంలలో పరీక్షలు ఉంటాయి. మెయిన్స్ పరీక్షలో 50 శాతం మార్కులు పైబడిన వారిని మాత్రమే బహుమతుల ఎంపికకు పరిగణనలోకి తీసుకుంటారు. ప్రిలిమ్స్ రాసేవారి కోసం ఈ నెల 20న, మెయిన్స్ రాసేవారికి 27న మాక్ (ప్రాక్టీస్) పరీక్షలు ఆన్‌లైన్‌లో నిర్వహిస్తారు. రిజిస్ట్రేషన్ సమయంలో విద్యార్థి పేరు, పరీక్ష రాయదలచిన మొబైల్ నంబరు, విద్యార్థి/తల్లిదండ్రుల ఈ మెయిల్, విద్యార్థి పుట్టిన తేదీ, విద్యార్థి ఫొటో (2 ఎంబీ కన్నా తక్కువ సైజు), తరగతి, జిల్లా, మండలం, పాఠశాల పేరు, ప్రధానోపాధ్యాయుల పేరు, హెచ్‌ఎం ఈ మెయిల్ వంటి వివరాలు పొందుపరచాలి.

సబ్జెక్టు.. మార్కులు

గణితం, సైన్స్ (జీవశాస్త్రం, భౌతిక, రసాయన శాస్త్రాలు), సోషల్ సబ్జెక్టులపై పరీక్ష ఉంటుంది. విద్యార్థుల తరగతి స్థాయి ఆధారంగా జనరల్ నాలెడ్జ్, కరెంట్ అఫైర్స్‌పై ప్రశ్నలు ఇస్తారు. ప్రిలిమ్స్ పరీక్షలో 60 ప్రశ్నలు 100 మార్కులకు, మెయిన్స్ పరీక్షలో 60 ప్రశ్నలు 100 మార్కులకు ఇస్తారు. ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలు 60 నిమిషాల నిడివితో రాయాలి. తేలిక మార్కు ప్రశ్నకు ఒకటి, మధ్యస్థ రకం ప్రశ్నలకు 2, కఠినతర ప్రశ్నలకు మూడు మార్కుల చొప్పున కేటాయిస్తారు.

బహుమతులు ఇస్తారిలా..

ఈ పోటీల్లో 162 మంది విజేతలకు సుమారు రూ.9 లక్షల విలువైన నగదు బహుమతులు అందించనున్నారు. రాష్ట్ర స్థాయిలో పదో తరగతిలో ప్రథమ బహుమతిగా రూ.30 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.25 వేలు, తృతీయ బహుమతిగా రూ.20 వేలు, 7వ తరగతిలో రూ.20 వేలు, రూ.15 వేలు, రూ.10 వేలు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి అందజేస్తారు. జిల్లా స్థాయి 10వ తరగతిలో రూ.8 వేలు, రూ.6 వేలు, రూ.4 వేలు, 7వ తరగతిలో రూ.5 వేలు, రూ.4 వేలు, రూ.3 వేలు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి బహుమతులు ఇస్తారు. మండల స్థాయిలో ఈఈఎంటీ–2024 పరీక్షకు సంబంధించి మరింత సమాచారానికి 63032 93502, 96667 47996 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చని స్టేట్ కోఆర్డినేటర్ దూదేకుల నబి తెలిపారు.

చైతన్యం తేవాలి



ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసేందుకే ఈ పరీక్షను ఆన్‌లైన్‌లో నిర్వహిస్తున్నాం. డాక్టర్ తవనం వెంకట్రావు వ్యవస్థాపక అధ్యక్షుడిగా ఉన్న ఈ సంస్థ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రోత్సహిస్తున్నాం. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు పరీక్ష రాసే విధంగా హెచ్‌ఎంలు చైతన్యం తేవాలి.

– దూదేకుల నబి, రాష్ట్ర సమన్వయకర్త, ఈఈఎంటీ–2024

అర్ధరాత్రి కలకలం

- కాకినాడలో ఆగంతకుడి నిర్వాకం
- తక్షణమే స్పందించిన పోర్టు పోలీసులు

కాకినాడ క్రైం: కాకినాడ డైరీ ఫారం సెంటర్‌లోని రాజీవ్ గృహకల్ప అపార్టుమెంట్‌లలో శనివారం అర్ధరాత్రి కలకలం రేగింది. గుర్తు తెలియని ఆగంతకుడి వ్యవహారం అక్కడి నిర్వాసితులను తీవ్ర భయాందోళనకు గురిచేసింది. పోలీసుల కథనం ప్రకారం.. కాకినాడ డైరీఫారం సెంటర్ మూడు గుళ్ల ఎదురు రోడ్డులోని 25వ బ్లాకు అపార్టుమెంట్‌లోకి అర్ధరాత్రి గుర్తుతెలియని ఆగంతకుడు చొరబడ్డాడు. రాత్రి 12–1 గంటల సమయంలో ప్రతి ఇంటి తలుపుని గట్టిగా కొట్టాడు. నిర్వాసితులు ఎవరని ప్రశ్నిస్తే కిక్కురుమనకుండా మరింత గట్టిగా కొడుతూ ఆందోళనకు గురి చేశాడు. ఆ అపార్టుమెంట్‌లో నివసిస్తున్న లావణ్య పోర్టు పోలీసులకు విషయం తెలిపింది. సీఐ సుమంత్ ఆదేశాల మేరకు, తక్షణమే స్పందించిన నైట్ డ్యూటీ ఏఎస్ఐ సీతారామరాజు అక్కడకు చేరుకున్నారు. ఆయన రాకను గమనించిన ఆగంతకుడు పరారయ్యాడు. ఓ మహిళే లక్ష్యంగా ఆగంతకుడు ఈ ఘటనకు పాల్పడ్డాడని పోలీసులు నిర్ధారించారు. ఏఎస్ఐ సీతారామరాజు ఆయన బృందంతో కలిసి వెళ్లి నిర్వాసితులకు ధైర్యం చెప్పారు. అనంతరం ఆగంతకుడు లక్ష్యంగా చేసుకున్న మహిళకు భద్రత కల్పించారు. అర్ధరాత్రి బాధిత నిర్వాసితురాలు కాల్ చేసి సహాయం కోరిన కేవలం 9 నిమిషాల్లోపే ఘటనా స్థలికి చేరుకుని ధైర్యం చెప్పిన సీతారామరాజు ఆయన బృందాన్ని డీఎస్పీ మురళీకృష్ణారెడ్డి, సీఐ సుమంత్ అభినందించారు. నిందితుడిని పట్టుకునేందుకు స్థానిక సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

అలరించిన కళాకారుల నృత్యాలు



యానాం ప్రజా ఉత్సవాల్లో కళాకారుల నృత్య ప్రదర్శన

యానాం: స్థానిక బాలయోగి స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో వేదికపై జరుగుతున్న 20వ యానాం ప్రజా ఉత్సవాల్లో భాగంగా ఆదివారం కోల్‌కతా కళాకారుల నృత్యాలు ఆహూతులను అలరించాయి. అనంతరం ఏర్పాటుచేసిన స్కిల్‌షో యువతీ, యువకులను ఆకట్టుకుంది. భారతీయ సంప్రదాయ దుస్తులతో ప్రముఖ మోడల్స్‌తో నిర్వహించిన ఫ్యాషన్‌షో చూసేందుకు ప్రేక్షకులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమంలో పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రతినిధి మల్లాడి కృష్ణారావు, ఆర్‌ఏఓ మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

స్టాక్ మార్కెట్లు (శుక్రవారం ముగింపు)

దేశీ సూచీలు

సెన్సెక్స్ ▲	నిఫ్టీ ▲
179	52
72,026	21,711

మరిన్ని బిజినెస్ వార్తల కోసం 'సాక్షి ప్లస్' చూడండి

విదేశీ సూచీలు

సూచీ	ముగింపు		మార్పు
నాస్‌డాక్	14,524	▲	14
డోజోన్స్	37,466	▲	26
ఎఫ్‌టీఎస్‌ఈ 100	7,700	▼	34
డాక్స్	16,594	▲	23
షాంఘై	2,929	▼	25
నికాయ్	33,377	▲	132

•అమెరికా •బ్రిటన్ •జర్మనీ •చైనా •జపాన్

ఫారెక్స్ రేట్లు రూ.లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఒకటి	82.84	86.86
£	బ్రిటన్ పౌండ్	ఒకటి	104.42	106.97
€	యూరో	ఒకటి	90.02	92.39
¥	జపాన్ ఎన్ (100)	ఒకటి	56.87	58.17
AUS	ఆస్ట్రేలియా డాలర్	ఒకటి	54.89	56.83
S$	సింగపూర్ డాలర్	ఒకటి	61.69	63.49
SAR	సౌదీ రియాల్	ఖాతాకు	21.22	22.84
UAE D	యూఏఈ దిర్హామ్	ఖాతాకు	21.71	23.54
¥	చైనా యువాన్	ఖాతాకు	10.50	12.58

మీ ఇంటికి బీమా ఉందా..?

ప్రమాదాలు, విపత్తులతో భారీ నష్టం ● కొన్ని సందర్భాల్లో ఊహించలేనంత..
వాటిని గట్టెక్కేందుకు బీమా ఉండాలి ● పొదుపుతో కొన్న ఇంటికి పూర్తి రక్షణ
● తక్కువ ప్రీమియంతో మెరుగైన కవరేజీ





దీపావళి రోజున హైదరాబాద్‌కు చెందిన రామన్ కుటుంబం ఓ పెద్ద ప్రమాదం నుంచి బయటపడింది. స్కై షాట్ క్రాకర్ గతితప్పి ఎనిమిదో అంతస్తులోని రామన్ అపార్ట్‌మెంట్‌లోకి దూసుకెళ్లింది. దాంతో మంటలు మొదలయ్యాయి. ఇంట్లోని ఫర్నిచర్, విలువైన ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు, వస్త్రాలు కాలిపోయాయి. ఒకింత అదృష్టం ఏమిటంటే రామన్ కుటుంబ సభ్యులు అందరూ ఫ్లాట్ నుంచి బయటకు వచ్చేశారు. ఎవరికీ గాయాలు కాలేదు. కానీ, ఇంట్లోని విలువైన వస్తువులు కాలిపోవడం వల్ల రూ.20 లక్షల ఆస్తి నష్టం జరిగింది. ఇది ఊహించని నష్టం. ఇలాంటి ప్రమాదం ఏర్పడుతుందని ఎవరూ అనుకోరు. కానీ, ప్రమాదాలు అన్నవి చెప్పి రావు. అందుకే ఇంటికి, ఇంట్లోని విలువైన వాటికి బీమా ఉండాలని నిపుణులు తరచూ చెబుతుంటారు. కానీ, దీన్ని పాటించే వారు చాలా తక్కువ మందే అని చెప్పుకోవాలి. హోమ్ ఇన్సూరెన్స్ ఇంటితోపాటు, ఇంట్లోని విలువైన వస్తువులకు ప్రమాదాలు, విపత్తుల కారణంగా ఏర్పడే నష్టం నుంచి రక్షణనిస్తుంది. చౌక ప్రీమియానికే వస్తుంది. రోజుకు ఒక టీకి పెట్టేంత ఖర్చు కూడా కాదు. హోమ్ ఇన్సూరెన్స్ ఎందుకు తప్పనిసరి అనేది వివరంగా చూద్దాం...

''ప్రజలు తమ జీవిత కాల పొదుపును ఇంటి కొనుగోలు కోసం వెచ్చిస్తున్నారు. మరి అంతటి విలువైన ఆస్తిని కాపాడుకునేందుకు కావాల్సిన చర్యలు మాత్రం తీసుకోవడం లేదు. ఎంతో విలువైన ఆస్తికి ఎల్లప్పుడూ రిస్క్ పొంచి ఉంటుంది''అని ఐసీఐసీఐ లాంబార్డ్ జనరల్ ఇన్సూరెన్స్ అండర్‌రైటింగ్, ప్రాపర్టీ క్లెయిమ్స్ చీఫ్ గౌరవ్ అరోరా తెలిపారు. నిజానికి ప్రతి 20 ఇళ్లల్లో కేవలం ఒక ఇంటికే ప్రస్తుతం బీమా ఉన్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. సగటు వ్యక్తికి ఇల్లు అనేది పెద్ద పెట్టుబడి అవుతుంది. అందుకే ఆ విలువైన ఆస్తికి తప్పకుండా రక్షణ తీసుకోవాలి. ''విపత్తులు రావడం అన్నది అరుదే. కానీ, వచ్చినప్పుడు వాటిల్లే నష్టం భారీగా ఉంటుంది''అని డిజిట్ జనరల్ ఇన్సూరెన్స్ డైరెక్ట్ సేల్స్ హెడ్ వివేక్ చతుర్వేది పేర్కొన్నారు.

అనుభవాలను మర్చిపోవద్దు..

జీవిత బీమా తీసుకోవాలని చాలా మంది ఏజెంట్లు అడగడం వినే ఉంటారు. కానీ, అదే స్థాయిలో హోమ్ ఇన్సూరెన్స్ మార్కెటింగ్ కనిపించదు. దీన్ని తీసుకున్నామని, తీసుకోవాలని సూచించే వారు కూడా అరుదు. విపత్తులు, ప్రమాదాలే హోమ్ ఇన్సూరెన్స్ దిశగా అడుగులు వేయించేవిగా భావించాలి. నిజానికి ప్రకృతి విపత్తుల సమయాల్లో హోమ్ ఇన్సూరెన్స్ విక్రయాలు పెరుగుతుంటాయి. 2018లో కేరళను వరదలు తీవ్రంగా నష్టపరిచాయి. ఆ తర్వాతి ఏడాదిలో హోమ్ ఇన్సూరెన్స్ ప్రీమియం ఆదాయం 34 శాతం పెరిగింది. ఇంటి బీమా కోసం ఆసక్తి పెరిగింది. 2020లో యాంఫాన్ తుపాను పశ్చిమబెంగాల్‌ను నష్టపరచగా ఆ తర్వాతి ఆర్థిక సంవత్సరంలో పై ప్రీమియం ఆదాయం 27 శాతం పెరగడం గమనించొచ్చు. కానీ, ఇదంతా తాత్కాలిక ధోరణిగానే ఉంటోంది. విపత్తులు లేదా ప్రమాదాలు తలెత్తినప్పుడు సహజంగా హోమ్ ఇన్సూరెన్స్ విక్రయాలు పెరుగుతుంటాయి. తిరిగి ఏడాది రెండేళ్ల తర్వాత అక్కడి ప్రజలు వాటిని మరిచిపోతుంటారు. దీంతో విక్రయాలు మళ్లీ తగ్గుతుంటాయి.

ఇదే పరిస్థితి ఇప్పుడు హెల్త్ ఇన్సూరెన్స్ విభాగంలోనూ కనిపిస్తోంది. కరోనా మహమ్మారి సమయంలో వైద్య బిల్లులు గణనీయంగా పెరిగాయి. దీంతో ఆరోగ్య బీమా తీసుకునే వారిలో పెద్ద ఎత్తున పెరుగుదల కనిపించింది. ఇప్పుడు కరోనా విపత్తు బలహీనపడింది. దీంతో హెల్త్ ఇన్సూరెన్స్ విక్రయాలు తిరిగి సాధారణ స్థాయికి చేరాయి''అని డిజిట్ జనరల్ ఇన్సూరెన్స్‌కు చెందిన చతుర్వేది తెలిపారు.

ఫ్లాట్ యజమానులు హౌసింగ్ సొసైటీ తీసుకున్న హోమ్ ఇన్సూరెన్స్‌పై ఆధారపడడం సరికాదని నిపుణుల సూచన. తమ ఫ్లాట్‌తోపాటు, అందులోని విలువైన వస్తువులకు విడిగా కవరేజీ తీసుకోవడం అన్ని విధాలుగా మెరుగైన నిర్ణయం అవుతుంది. ఇంటికి భూకంపాలు, తుపాను, వరదల ముప్పు మాత్రమే కాదు, ఎత్తయిన భవనాలు, ఖరీదైన గాడ్జెట్ల వినియోగం నేపథ్యంలో అగ్ని ప్రమాదాల ముప్పు కూడా ఉంటుందన్న విషయాన్ని గ్రహించాలి. ముంబైలో ఏటా 5,000 వరకు అగ్ని ప్రమాదాలు నమోదవుతున్నట్టు ఒక అంచనా. ఇందులో 70 శాతానికి విద్యుత్తే కారణంగా ఉంటోంది. ఢిల్లీ, బెంగళూరు తదితర పట్టణాల్లో ఏటా 2,500 మేర అగ్ని ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ''ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ గాడ్జెట్ల వినియోగం పెరిగిపోవడంతో, ఎలక్ట్రికల్ వైరింగ్‌పై భారం అధికమై అగ్ని ప్రమాదాలు ఎక్కువ అవుతున్నాయి''అని ఐసీఐసీఐ లాంబార్డ్ జనరల్ ఇన్సూరెన్స్ చతుర్వేది తెలిపారు. అపార్ట్‌మెంట్లలో అగ్ని ప్రమాదానికి సంబంధించి అలారమ్ మోగిన వెంటనే, స్ప్రింక్లర్ సిస్టమ్ నుంచి నీరు ఎంతో ఒత్తిడితో ఎగజిమ్మడం మొదలవుతుంది. ఈ నీటి కారణంగా ఇంట్లోని విలువైన గాడ్జెట్లు, ఇంటీరియర్ దెబ్బతింటాయి. కనుక అగ్ని ప్రమాదం జరగకపోయినప్పటికీ, ఇంటి యజమాని చాలా నష్టాన్ని ఎదుర్కోవాల్సి వస్తుంది. అద్దె ఇంట్లో ఉంటే హోమ్ ఇన్సూరెన్స్ అవసరం లేదని చాలా మంది అనుకుంటూ ఉంటారు. కానీ, ఇది ఎంత మాత్రం సరైనది కాదు. హోమ్ ఇన్సూరెన్స్ అన్నది కేవలం ఇంటి నిర్మాణానికి జరిగిన నష్టానికే పరిమితం కాదు. ఇంట్లోని వస్తువులు దెబ్బతింటే ఏర్పడే నష్టం నుంచి గట్టెక్కడానికి బీమా అక్కరకు వస్తుంది. దోపిడీ, దొంగతనాల వల్ల ఏర్పడే నష్టాన్ని సైతం భర్తీ చేసుకోవచ్చు.

కవరేజీ చాలినంత..

హోమ్ ఇన్సూరెన్స్ తీసుకోవడానికి ముందు కొన్ని అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. తమ అవసరాలకు తగిన పాలసీ కీలకం అవుతుంది. భారత్ గృహ రక్ష (బీజీఆర్) అన్నది ఐఆర్‌డీఏఐ ఆదేశాల మేరకు అన్ని సాధారణ బీమా సంస్థలు తీసుకొచ్చిన ప్రామాణిక నివాస బీమా. ప్రకృతి విపత్తులు అయిన వరదలు, భూకంపాలతోపాటు అగ్ని ప్రమాదాలు, చెట్టు విరిగి పడడం, వాహనం డ్యాష్ ఇవ్వడం కారణంగా ఇంటికి వాటిల్లే నష్టానికి ఈ పాలసీలో పరిహారం లభిస్తుంది. శిథిలాల తొలగింపునకు, ఇంజనీరింగ్ లేదా ఆర్కిటెక్ట్ ఫీజులకు అయ్యే మొత్తాన్ని కూడా చెల్లిస్తుంది. కానీ, ఇందులో పరిమితులు కూడా ఉన్నాయి. రూ.10 లక్షలు లేదా తీసుకున్న కవరేజీలో 20 శాతం ఏది తక్కువ అయితే అంత మేరే ఈ పాలసీ కింద పరిహారం లభిస్తుంది. ఓ సాధారణ మధ్య తరగతి ఇంటికి రూ.10 లక్షలు బీమా సరిపోదు. ఇంట్లో అధిక విలువ కలిగిన వస్తువులు ఉంటే, వాటి కోసం ప్రత్యేక కవరేజీ తీసుకోవాలని బజాజ్ అలియాంజ్ జనరల్ ఇన్సూరెన్స్ ప్రాపర్టీ అండ్ రైటింగ్ హెడ్ గురుదీప్ సింగ్ బాత్రా సూచించారు. ఇంటి మార్కెట్ విలువ ఆధారంగా బీమా కవరేజీపై నిర్ణయానికి రావద్దు. ఇంటి నిర్మాణం దెబ్బతింటే, పునరుద్ధరించడానికి అయ్యే వ్యయాన్ని పరిగణనలోకి తీసుకోవాలి. చదరపు అడుగుకు ఎంత వ్యయం అవుతుందో ఇంజనీర్లను అడిగితే తెలుస్తుంది. ఇంట్లో విలువైన ఫిట్టింగ్‌లు ఏర్పాటు చేసుకున్న వారు, ఆ విలువను కూడా బీమా కవరేజీకి అదనంగా జోడించుకోవాలి. హోమ్ ఇన్సూరెన్స్ ప్రీమియం ఏటా ఎంతో కొంత పెరుగుతుంటుంది. కనుక ఏడాదికి కాకుండా ఒకేసారి రెండు, మూడేళ్ల కాలానికి పాలసీ తీసుకోవచ్చు. ''ఇంటికి తీసుకునే బీమాని ఏటా రెన్యువల్‌కు ముందు ఆ కవరేజీని సమీక్షించుకోవాలి. ఎందుకంటే ద్రవ్యోల్బణం ప్రభావంతో ఏటా ఇంటి నిర్మాణ వ్యయం పెరిగిపోతుంటుంది. అందుకు అనుగుణంగా ఏటా నిర్దీత శాతం మేర కవరేజీని పెంచుకోవాలి. ఏటా 10 శాతం మేర కవరేజీ పెరుగుతూ వెళ్లే వాటిని పరిశీలించొచ్చు.



ఇంట్లో ఉన్న ఒక్కో పరికరం, కొనుగోలు చేసిన సంవత్సరం, మోడల్ నంబర్, దాని విలువ ఈ వివరాలన్నీ సిద్ధం చేసుకోవాలి. ఇన్సూరెన్స్ సంస్థలు ఈ వివరాల ఆధారంగానే పరిహారాన్ని నిర్ణయిస్తాయి. అవి ఎన్నేళ్ల పాటు వాడారన్న వివరాల ఆధారంగా ప్రామాణిక తరుగును అమలు చేస్తాయి. ఎలక్ట్రానిక్ పరికరాల విలువ ఏటా తగ్గుతూ ఉంటుంది. రూ.50 వేలు పెట్టి రెండేళ్ల క్రితం కొనుగోలు చేసిన వస్తువు విలువ ఇప్పుడు సగానికి తగ్గిపోతుంది. కనుక పాడైపోయిన దాని స్థానంలో కొత్తది కొనుగోలుకు అయ్యే మొత్తాన్ని బీమా సంస్థ చెల్లిస్తుందని అనుకోవద్దు. ఇంట్లో విలువైన కళాకృతులు ఉంటే, వాటికి సైతం బీమా కవరేజీ కోరుకుంటే.. సర్టిఫైడ్ ఏజెన్సీ నుంచి వ్యాల్యూయేషన్ సర్టిఫికెట్ తీసుకోవాలి. ఒకవేళ కళాఖండాల మొత్తం విలువ రూ.5 లక్షలు, విడిగా ఒక్కోటి విలువ రూ.లక్ష మించకపోతే వ్యాల్యూయేషన్ సర్టిఫికెట్ అవసరం పడదు.

ఎలాంటి కవరేజీ..?



ప్రతి ఇంటికి కనీసం హోమ్ ఇన్సూరెన్స్ బేసిక్ పాలసీ అయినా ఉండాలి. భూకంపాలు, పిడుగులు, తుపానులు, వడగళ్లు, వరదలు తదితర ప్రకృతి విపత్తులు, అగ్ని ప్రమాదం, విధ్వంసం, అల్లర్ల కారణంగా ఇంటి నిర్మాణానికి నష్టం ఏర్పడితే బేసిక్ పాలసీలో పరిహారం లభిస్తుంది. మరమ్మతులు లేదంటే తిరిగి నిర్మాణం వీటిల్లో సరైన దానికి కవరేజీనిస్తుంది. రూ.లక్ష కవరేజీకి ప్రీమియం రూ.30 వరకు ఉంటుంది. ఇక ఇంటి నిర్మాణానికి అదనంగా, ఇంట్లోని వస్తువులకు కూడా రక్షణ తీసుకోవచ్చు. ఈ తరహా కవరేజీకి ప్రతి రూ.లక్షకు గాను ప్రీమియం రూ.60 వరకు ఉంటుంది. దోపిడీ, దొంగతనాల నుంచి సైతం రక్షణ అవసరం. ఇంట్లోని ఫర్నిచర్, కళాఖండాలు, వస్త్రాలు, గృహోపకరణాలు, గాడ్జెట్ల వంటి వాటికి దొంగతనాల నుంచి రక్షణ కోరుకుంటే ప్రతి రూ.లక్షకు రూ.200 వరకు ప్రీమియం చెల్లించాల్సి వస్తుంది. ఇంట్లో గాడ్జెట్లు పనిచేయకుండా పోవడం చూస్తుంటాం. ఇలా ఉన్నట్టుండి ఇంట్లో పరికరం పనిచేయకుండా పోతే, పరస్పర అంగీకారం మేరకు పరిహారం అందించే 'బ్రేక్‌డౌన్' కవర్ కూడా ఉంటుంది. దీనికి ప్రీమియం రూ.లక్షకు రూ.200–300 వరకు ఉంటుంది. రుణంపై ఇంటిని తీసుకున్న వారు ఈఎంఐ ప్రొటెక్షన్ కవర్ తీసుకోవచ్చు. ఇంటి నిర్మాణం దెబ్బతిన్న సందర్భాల్లో పునరుద్ధరణ లేదా పునర్‌నిర్మాణం వరకు రుణ ఈఎంఐని బీమా కంపెనీ చెల్లించాలని కోరుకుంటే ఈఎంఐ ప్రొటెక్షన్ కవర్ తీసుకోవచ్చు. ఆరు నెలల ఈఎంఐ రక్షణకు ప్రీమియం రూ.2,500 వరకు ఉంటుంది. ఇంటి నిర్మాణం దెబ్బతిన్నప్పుడు అందులో ఉండే కిరాయిదారు ఖాళీ చేయాల్సి రావచ్చు. అదే జరిగితే అప్పటి వరకు ప్రతి నెలా క్రమం తప్పకుండా వస్తున్న అద్దె ఆదాయానికి బ్రేక్ పడుతుంది. ఇలా అద్దె ఆదాయాన్ని నష్టపోకుండా, బీమా సంస్థ చెల్లించేలా యాడాన్ కవర్ తీసుకోవచ్చు. దీనికి ప్రతి నెలా రూ.25వేల అద్దె చొప్పున ఆరు నెలల పాటు చెల్లించే కవర్‌కు ప్రీమియం రూ.2,000 ఉంటుంది. వ్యక్తిగత ప్రమాద బీమా ప్రత్యేకంగా ఉంటే, హోమ్ ఇన్సూరెన్స్‌తో తీసుకోవాల్సిన అవసరం లేదు.

భారం తగ్గాలంటే..?



హోమ్ ఇన్సూరెన్స్ ప్రీమియం తగ్గించుకునేందుకు కొన్ని మార్గాలున్నాయి. ఇల్లు, ఇంట్లోని వస్తువులకు నష్టం వాటిల్లినప్పుడు, కొంత మొత్తాన్ని తామే భరించేట్టు అయితే ప్రీమియం తగ్గుతుంది. కొన్ని కంపెనీలే ఈ ఆప్షన్ ఇస్తున్నాయి. ఇంట్లో అన్నింటికీ బీమా అవసరం ఉండదు. బాగా పాత పడిపోయిన వాటికి, పెద్దగా వ్యాల్యూ లేని (తరుగు బాగా పడే) వాటికి బీమా అనవసరం. అగ్ని ప్రమాదం జరిగితే హెచ్చరించి, అప్రమత్తం చేసే అలారమ్ వ్యవస్థ ఏర్పాటు చేసుకుంటే, అగ్ని ప్రమాదాన్ని అదుపు చేసే పరికరాలు ఏర్పాటు చేసుకుంటే ప్రీమియంలో 15 శాతం వరకు తగ్గింపు లభిస్తుంది. స్వయం ఉపాధిలోని నిపుణులు లేదా వ్యాపారులు అయితే హోమ్ ఇన్సూరెన్స్ ప్రీమియంపై పన్ను మినహాయింపు పొందొచ్చు. వేతన జీవులకు ఈ వెసులుబాటు లేదు. ఏడాదికి కాకుండా, ఏడాదికి మించి ఎక్కువ కాలానికి పాలసీ తీసుకుంటే ప్రీమియంలో 10 శాతం తగ్గింపు వస్తుంది.

వచ్చే వారం రిలయన్స్ డేటా సెంటర్ ప్రారంభం

బ్రూక్‌ఫీల్డ్, డిజిటల్ రియాలిటీతో కలిసి ఏర్పాటు



చెన్నై: వేగంగా వృద్ధి చెందుతున్న డేటా సెంటర్స్ విభాగంలోకి రిలయన్స్ ఇండస్ట్రీస్ ఎంట్రీ ఇస్తోంది. వచ్చే వారం చెన్నైలో సెంటర్‌ను ప్రారంభిస్తున్నట్లు సంస్థ చైర్మన్ ముకేశ్ అంబానీ వెల్లడించారు. కెనడాకు చెందిన బ్రూక్‌ఫీల్డ్ అసెట్ మేనేజ్‌మెంట్, అమెరికాకు చెందిన డిజిటల్ రియాలిటీ సంస్థలతో కలిసి దీన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన చెప్పారు. తమిళనాడు గ్లోబల్ ఇన్వెస్టర్స్ సదస్సులో పాల్గొన్న సందర్భంగా ఆయన ఈ విషయాలు వివరించారు. చెన్నైలో 20 మెగావాట్ల డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్న ఈ జాయింట్ వెంచర్ సంస్థ ముంబైలో మరో 40 మెగావాట్ల సెంటర్ కోసం 2.15 ఎకరాలు కొనుగోలు చేసింది.

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)

8-1-2024	
విశాఖ	625–00
చిత్తూరు	583–00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	565–00
విజయవాడ	565–00
రిటైల్ ధర (డజను)	72.00
7-1-2024 ఫామ్ ధర...	
హైదరాబాద్	560–00
వరంగల్	562–00
రిటైల్ ధర	6.00

ఎల్‌జీ బాలకృష్ణన్ | సీడీ ఈక్విసెర్చ్ | కొనొచ్చు

ప్రస్తుత ధర: రూ. 1,263 టార్గెట్: రూ. 1,484


ఎందుకంటే: రోలర్ చైన్ల తయారీతోపాటు.. వార్మ్ అండ్ కోల్డ్ ఫోర్జింగ్, ఫైన్ బ్లాంకింగ్, మెషీన్డ్ పార్టులతో కూడిన మెటల్ ఫార్మింగ్ చేపట్టే ఆటోమొబైల్ విడిభాగాల దిగ్గజం ఎల్‌జీ బాలకృష్ణన్ బ్రదర్స్ దేశీయంగా ద్విచక్ర వాహన రంగానికి కీలక ప్రొడక్టులు అందిస్తోంది. అయితే పండుగల సందర్భాలను మినహాయిస్తే ఇటీవల కొద్ది రోజులుగా దేశీ ద్విచక్ర వాహన విభాగం మందగమనంలో సాగుతోంది. ఈ ఏడాది పండుగల నేపథ్యంలో ద్విచక్ర వాహన అమ్మకాలు జోరు చూపినప్పటికీ కంపెనీకి ప్రధానమైన ట్రాన్స్‌మిషన్ ప్రొడక్టుల బిజినెస్‌పై మందగమన ప్రభావం పడింది. 2023-24 తొలి అర్ధభాగం(ఏప్రిల్-సెప్టెంబర్) ఆదాయంలో 3.7 శాతం వృద్ధి మాత్రమే నమోదైంది. అయితే గతేడాది(2022-23) ఇదే కాలంతో పోలిస్తే లాభార్జన ఆశావహంగా 17.1 శాతం పురోగమించింది. దీంతో మార్జిన్లు 200 బేసిస్ పాయింట్ల(2 శాతం)మేర మెరుగుపడ్డాయి. ఇందుకు ముడిసరుకుల ధరలు దిగిరావడంతో తగ్గిన వ్యయాలు సైతం సహకరించాయి. ద్విచక్ర వాహన రంగంలో కొనసాగుతున్న మందగమనం కారణంగా ఈ ఏడాది ఆర్జనలో వృద్ధి 8 శాతానికి పరిమితంకావచ్చని భావిస్తున్నాం.



పీఐ ఇండస్ట్రీస్ | ఎలారా సెక్యూరిటీస్ | కొనొచ్చు

ప్రస్తుత ధర: రూ. 3,451 టార్గెట్: రూ. 4,270

ఎందుకంటే: అగ్రిసైన్స్ దిగ్గజం పీఐ ఇండస్ట్రీస్ రూపొందించే పైరోగ్జాసల్ఫోన్‌ను భారీ స్థాయిలో తయారు చేసేందుకు చైనాలో ప్లాంట్ల ఏర్పాటుకు తెరలేచినట్లు వెలువడిన వార్తలు గతంలో కొంత ఆందోళనలకు లోనుచేశాయి. గోధుమలు, మొక్కజొన్న, సోయాబీన్ పంటల ముందస్తు రక్షణగా వినియోగించే హెర్బిసైడ్ ఇది. అగ్రికెమికల్స్‌కు ప్రపంచంలోనే అతిపెద్ద మార్కెట్‌గా నిలిచే యూఎస్‌లో పైరోగ్జాసల్ఫోన్ 2025వరకూ పేటెంట్ రక్షణ పరిధిలోకి చేరే అవకాశముంది. ఇదేవిధంగా లాటిన్ అమెరికాలో 2030వరకూ అండర్ పేటెంట్‌కు వీలుంది. భారత్, ఆస్ట్రేలియావంటి చిన్న మార్కెట్లలో మాత్రమే పేటెంట్ పరిధినుంచి బయటపడింది. దీంతో 2026 డిసెంబర్‌లోగా యూఎస్‌లో పైరోగ్జాసల్ఫోన్ జనరిక్ రిజిస్ట్రేషన్ పొందేందుకు అవకాశాలు తక్కువే. అయితే ప్రస్తుత 60-70 కోట్ల డాలర్ల విలువైన పైరోగ్జాసల్ఫోన్ మార్కెట్ భవిష్యత్‌లో మరింత విస్తరించే వీలున్నట్లు కంపెనీ యాజమాన్యం అంచనాలు వేస్తోంది. ఇందుకు అత్యధిక వినియోగ మార్కెట్లయిన అమెరికా, ఆస్ట్రేలియాలలో ఈ ప్రొడక్ట్ వినియోగం మరింత పెరగడం తోడ్పాటును ఇవ్వనున్నట్లు భావిస్తోంది. పైరోగ్జాసల్ఫోన్ ప్రొడక్టులో ప్రపంచ నిల్వలు లేదా పోటీ పెరగడం వంటి అంశాల ద్వారా కంపెనీపై ఆర్థికంగా ప్రభావం పడే అవకాశాలు తక్కువే. ఫలితంగా ఇటీవల కంపెనీ షేరులో వచ్చిన దిద్దుబాటు తాత్కాలికమే.




గమనిక: ఈ కాలమ్‌లో షేర్లపై ఇచ్చిన సలహాలు, సూచనలు, వివిధ బ్రోకరేజీ సంస్థలు వ్యక్తం చేసిన అభిప్రాయాలు మాత్రమే

క్యాపిటల్ గెయిన్ బాండ్లలో ఇన్వెస్ట్ చేయొచ్చా?

ప్రాపర్టీ విక్రయించినప్పుడు వచ్చిన లాభం నుంచి పన్ను చెల్లించి మిగిలిన మొత్తాన్ని ఈక్విటీ ఆధారిత సాధనాల్లో ఇన్వెస్ట్ చేసుకోవడం మంచిదా? లేక దీర్ఘ కాల మూలధన లాభాల పన్ను నుంచి మినహాయింపు కోసం ఆర్ఈసీ, పీఎఫ్‌సీ, ఐఆర్‌ఎఫ్‌సీ జారీ చేసే సెక్షన్ 54ఈసీ బాండ్లలో ఇన్వెస్ట్ చేసుకోవాలా..?

– అనిల్ మిశ్రా



Q & A

ధీరేంద్ర కుమార్
సీఈవో, వ్యాల్యూ రీసెర్చ్

ప్రాపర్టీని రెండేళ్లకు పైగా కలిగి ఉన్న తర్వాత విక్రయించినప్పుడు వచ్చిన లాభం నుంచి ఇండెక్సేషన్ (ద్రవ్యోల్బణ ప్రభావాన్ని మినహాయించడం) చేసిన తర్వాత మిగిలిన మొత్తంపై 20 శాతం పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ప్రాపర్టీని విక్రయించిన ఆరు నెలల్లోపు క్యాపిటల్ గెయిన్ బాండ్లలో ఇన్వెస్ట్ చేసినప్పుడు ఆదాయపన్ను చట్టంలోని సెక్షన్ 54ఈసీ కింద రూ.50 లక్షల వరకు లాభాన్ని మూలధన లాభాల నుంచి మినహాయింపునకు అవకాశం ఉంటుంది. రూ.50 లక్షలపై 20 శాతం పన్ను అంటే రూ.10 లక్షల మేర ఆదా చేసుకున్నట్టు అవుతుంది. ప్రభుత్వ మద్దతు గల ఆర్ఈసీ, పీఎఫ్‌సీ, ఐఆర్‌ఎఫ్‌సీ తదితర ఇన్‌ఫ్రా ఫైనాన్సింగ్ కంపెనీలు జారీ చేసే స్థిరాదాయ సాధనాలనే క్యాపిటల్ గెయిన్ బాండ్లుగా చెబుతారు. క్యాపిటల్ గెయిన్ బాండ్లు ఐదేళ్ల లాకిన్ పీరియడ్‌తో ఉంటాయి. వీటిపై 5.25 శాతం వార్షిక వడ్డీ రేటు వర్తిస్తుంది. ఈ వడ్డీ పన్ను పరిధిలోకి వస్తుంది. వడ్డీ ఆదాయాన్ని ఏటా రిటర్నుల్లో చూపించి పన్ను చెల్లించాల్సి ఉంటుంది. 30 శాతం పన్ను పరిధిలో ఉన్న వారికి నికరంగా లభించే రేటు 3.68 శాతం. ఈక్విటీ ఫండ్స్‌తో పోల్చి చూసినప్పుడు క్యాపిటల్ గెయిన్ బాండ్లపై లభించే 5.25 శాతం రేటు చాలా తక్కువ. ఫ్లెక్సీక్యాప్ ఫండ్ గత ఐదేళ్ల కాల సగటు రాబడి 20 శాతంగా ఉంది. ఇప్పుడు పన్ను ఆదా కోసం క్యాపిటల్ గెయిన్ బాండ్లలో ఐదేళ్ల కాలానికి రూ.50 లక్షలు ఇన్వెస్ట్ చేస్తే, 5.25 శాతం రేటు ప్రకారం గడువు తీరిన తర్వాత రూ.63 లక్షలు సమకూరుతుంది. అదే 20 శాతం క్యాపిటల్ గెయిన్ ట్యాక్స్ (రూ.10లక్షలు) చెల్లించి, మిగిలిన రూ.40 లక్షలను ఫ్లెక్సీక్యాప్ పథకాల్లో క్రమానుగతంగా ఇన్వెస్ట్ చేస్తే ఐదేళ్లలో రూ.70 లక్షలు సమకూరుతుంది. ఈ గణాంకాలను పరిశీలించి చూసినప్పుడు మూలధన లాభాల పన్ను చెల్లించి, ఈక్విటీ మ్యూచువల్ ఫండ్‌లో ఇన్వెస్ట్ చేయడమే మేలని అనిపిస్తుంది. కానీ, ఈక్విటీల్లో మెరుగైన రాబడి వస్తుందని చెప్పి మొత్తం తీసుకెళ్లి ఇన్వెస్ట్ చేయడం సంక్లిష్టం కావచ్చు. ఐదేళ్లు, అంతకుమించిన కాలాలకు ఈక్విటీల్లో మెరుగైన రాబడులు వస్తాయి. కానీ ఇదేమీ గ్యారంటీడ్ కాదు. ఆటుపోట్లను ఎదుర్కోవాల్సి ఉంటుంది. కానీ, క్యాపిటల్ గెయిన్ బాండ్లు హామీతో కూడిన రాబడిని ఇస్తాయి. రిస్క్ లేని రాబడి కోరుకునేట్టు అయితే, ఐదేళ్ల తర్వాత కచ్చితంగా పెట్టుబడి మొత్తం కావాల్సిన వారు క్యాపిటల్ గెయిన్ బాండ్లకు వెళ్లొచ్చు. కొంత రిస్క్ తీసుకుని, అవసరమైతే ఐదేళ్లకు అదనంగా మరికొంత కాలం పాటు ఇన్వెస్ట్ చేసేట్టు అయితే దీర్ఘకాల మూలధన లాభాల పన్ను చెల్లించి మిగిలిన మొత్తాన్ని ఈక్విటీ పథకాలకు కేటాయించుకోవచ్చు.



ఎస్‌సీఎస్‌ఎస్ ఖాతాను ఎనిమిదేళ్ల తర్వాత కూడా పొడిగించుకోవచ్చా..?

– గురునాథ్

సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ (ఎస్‌సీఎస్‌ఎస్) నిబంధనల్లో సవరణ చోటు చేసుకుంది. ఈ పథకం కాల వ్యవధి ఐదేళ్లు. ఆ తర్వాత కోరుకుంటే మరో మూడేళ్ల కాలానికి దీన్ని పొడిగించుకోవచ్చు. ఇలా ఒక్కసారి మాత్రమే పొడిగింపునకు అవకాశం ఉండేది. ఆ తర్వాత కూడా అందులోనే ఇన్వెస్ట్‌మెంట్ కొనసాగించాలంటే, ఉపసంహరించుకుని మళ్లీ తాజాగా ఖాతా తెరవాల్సి వచ్చేది. ఈ నిబంధనను మార్చారు. ఇకపై ఐదేళ్ల ప్రాథమిక కాల వ్యవధి ముగిసిన తర్వాత నుంచి.. మూడేళ్లకు ఒకసారి చొప్పున ఖాతాను పొడిగించుకుంటూ వెళ్లొచ్చు. అంతేకానీ, ఎనిమిదేళ్ల తర్వాత మళ్లీ కొత్త ఖాతా తెరవాల్సిన అవసరం ఉండదు. గడువు పొడిగించే సమయంలో ఉన్న రేటు తదుపరి కాలానికి వర్తిస్తుంది. ఇందులో ప్రస్తుతం 8.2 శాతం వడ్డీ రేటు అమల్లో ఉంది. ఇప్పటికే పెట్టుబడి పెట్టి ఐదేళ్లు పూర్తయి ఉంటే, కొనసాగించుకోవడం వల్ల తదుపరి మూడేళ్ల కాలానికే 8.2 శాతం వడ్డీ రేటు వర్తిస్తుంది. దీనికి బదులు ఆ మొత్తాన్ని వెనక్కి తీసుకుని, తిరిగి తాజాగా ఇన్వెస్ట్ చేయడం వల్ల ఐదేళ్ల కాలానికి 8.2 శాతం గరిష్ట రేటును పొందొచ్చు.